# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 19, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ఎటిసి కోర్సులపై విస్తృత ప్రచారం కల్పించాలి




2లో...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాలపై సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఐటిఐ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

## గ్రూప్ I ఆందోళనతో రేవంత్ సర్కార్

# మనుగడ ప్రమాదకరం



**గ్రూప్ I గొడవ పెద్దది కావాలని కాంగ్రెస్‌లోనే కొందరు నేతలు కోరుకుంటున్నారు**

**సీఎం సీటు కోసం గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారు**

**న్యాయం చేయమంటే లాఠీలతో కొట్టిస్తారా**

**కేంద్రా హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ I అభ్యర్థుల ఆందోళనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడే ప్రశ్నార్థంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ మార్టీలోనే కొందరు నేతలు సీఎం సీటు కోసం గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారని వాఖ్యానించారు.

2లో...



2వ పేజీలో...

## గ్రూప్స్ పరీక్షల నిర్వహణ

# పకడ్బందీగా ఉండాలి

**జిల్లాలో ప్రశ్నాపత్రాలను భద్రపరుచుటకు స్ట్రాంగ్‌రూమ్‌లను వెంటనే గుర్తించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో టిఎస్‌పిఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు పటిష్టం చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

# దారుణం

**కనుమెరుగైన మానవత్వం.. మరుగుదొడ్డి లో శిశువు మృతదేహం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: శాస్త్ర, సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న నేటి తరుణంలో మానవత్వం మచ్చుకైన కానరావడం లేదు.. సృష్టికి మూలం అమ్మ.. ఆ అమ్మతనానికే మాయని మచ్చ తెచ్చేలా ఓ మహిళ తన కడుపులో పెరుగుతున్న బిడ్డను ఆబార్షన్ చేయించుకుని, ఆ మృతదేహాన్ని మరుగుదొడ్డిలో పడవేసి, సభ్య సమాజం తలదించుకునేలా చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది.

2లో..



## ధాన్యం కొనుగోలులో రైతులకు

# ఇబ్బందులు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.



2లో..

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి...

వరి కొనుగోలు, లోడింగ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ఎప్పటికప్పుడు ఆలస్యం జరగకుండా ట్యాబ్ ఎంట్రీలు జరగాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సజావుగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులను గురి చేసిన వారు చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. వాతావరణంలో మార్పులు అకాల వర్షాభావ పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకొని, ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసమే సెంటర్లను స్వయంగా తనిఖీ చేసి వెంటనే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ద్వారా కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత





పరిమాణాలను, తేమ శాతం పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని, టోకెన్ పద్ధతి ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్ర నిర్వహకులను, అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను ఏ విధంగా పాటిస్తున్నారు, ఎంత విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలని, తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, పిడి డిఆర్‌డిఎ శేషాద్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, సెంటర్ నిర్వహకులు, అధికారులు తదితరులున్నారు.

# గ్రూప్ I ఆందోళనతో రేవంత్ సర్కార్ మనుగడ ప్రమాదకరం

మొదటి పేజీ తరువాయి...



గ్రూప్ 1 అభ్యర్థుల గొడవ ఉద్రుతమైన ప్రభత్వం పడిపోవాలని కోరుకుంటున్నారని చెప్పారు. గ్రూప్ 1 అభ్యర్థులు చేస్తున్న ఆందోళన పూర్తిగా న్యాయమైందేనని, వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌ను నమ్మి లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటే ఇట్ల చేస్తరా?. జీవో 29 నిరుద్యోగుల పాటిట శాంపగా మారింది. రాజ్యాంగ సూర్తికి విరుద్దంగా ఎస్సీ, ఎస్టీ బీల రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తరా? కాంగ్రెస్ అనాలోచిత, దుర్మార్గపు, నిర్ణయమని, ఈ జీవోను సవరించి న్యాయం చేయమని అడిగితే కొటిస్తారా అని అన్నారు. రెండు పార్టీలకు ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనే లేదు. తప్పుడు నోటిఫికేషన్లు, పరీక్షా పత్రాల్లో తప్పులు, తప్పుడు జీవోలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారుని పేర్కొనారు. నిరుద్యోగుల తలుచుకుంటే ప్రభుత్వాలే తారుమారకు అవుతాయని, గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రమాదకర పరిస్థిలో పడవోతోందని అన్నారు. కేంద్ర మంత్రి పదవి సంగతి తరువా నాకు నిరుత్యోగుల జీవితాలే ముఖ్యం, నిరుద్యోగులపూ లాఠీచార్జ్ చూసి బాధపడుతున్న, కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ ఒక కార్యకర్తగా నిరుద్యోగుల వద్దకు వెళ్లి మద్దతిస్తామని తెలిపారు.

# గ్రూప్స్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి






మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2, గ్రూప్3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని, పరీక్ష ప్రశ్నాపత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూంలను గుర్తించాలని ప్రశాంతంగా సజావుగా పరీక్షలు సాగేందుకు రీజనల్ కో ఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్3, 2, 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో స్ట్రాంగ్ రూంలను గుర్తించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, పోలీస్ నోడల్ అధికారి, ఆర్డీవో అందరూ సమన్వయం చేసుకుంటున్నారని, జిల్లాలో 34 సెంటర్లను గుర్తించడం జరిగిందని, జగిత్యాల జిల్లా నుండి సుమారు 11 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు ఇందుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, ఆర్డీవో మధుసూదన్, ఎఎస్పీ భీంరావు, కలెక్టరేట్ ఎవో హన్మంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎటిసి కోర్సులపై విస్తృత ప్రచారం కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాలపై పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఐటి కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లను ప్రారంభించిందని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాద్‌లో ఒకేసారి 65 ఎటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఎటిసి కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు వచ్చాయని అన్నారు. జిల్లాలో ఉన్న ఐటిఐ రామగుండం, ఐటిఐ పెద్దపల్లిలో 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. మన జిల్లాలో ఉన్న 2 ఎటిసి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని, ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఎటిసిలతో అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30, 2024 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఎటిసి కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టీ నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని అన్నారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఐటిఐ.తెలంగాణ.జిఓవి.ఇన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికేట్లతో పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలోసంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి, పెద్దపల్లి, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్స్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దారుణం

మొదటి పేజీ తరువాయి...

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియన మహిళ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం పక్కన ఉండే మరుగుదొడ్ల వద్ద అప్పుడే అబార్షన్ చేసిన మృత ఆడశిశువును లాట్రిన్‌లో వదిలివేసిన సంఘటన కలకలం సృష్టించింది. గురువారం రాత్రి మహిళ లాట్రిన్ లోపలికి వెళ్లి అక్కడే అబార్షన్ చేసి తీసివేసిన శిశువును వదిలివేసి వెళ్లినట్లు ఆ బాత్రూమ్‌లోకి వెళ్లిన మహిళల కంటపడడంతో విషయం బయటకు పొక్కింది. 24గంటలు రోగులతో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉన్న ఆ మహిళ ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూమ్‌లోకి ఎలా వెళ్లింది..? గర్భం దరించిన మహిళనే అబార్షన్ చేసిన శిశువును వదిలివేసిందా..? లేక ఆమె సహాయకురాలు ఎవరైన వదిలివేసి వెళ్లిపోయారా..? అన్న విషయం తెలియాల్సి ఉంది. కాగా, బాత్రూమ్‌లో మృతదేహాన్ని చేసిన మహిళలు డ్యూటీ వైద్యుడి దృష్టికి తీసుకెళ్లడంతో వారు పోలీసులకు ఉన్నత వైద్యాధికారులకు సమాచారాన్ని అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆసుపత్రిలో జరిగిన తీరును పరిశీలించి, సీసీ ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకుని, తమదైన కోణంలో ఆరా తీస్తున్నట్లు సిఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత కొద్ది రోజుల క్రితమే గర్బిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడంలో జాప్యం చేయడంతో పాటు వచ్చిన రోగులకు సైతం సరైన వైద్యం అందించడం లేదనే ఆపోహాలు అందరి మదిలో కదులుతున్నాయి. ఆ ఆలోచన నుండి బయట పడకముందే మరో సంఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం పట్ల స్థానికంగా చర్చానీయంశం అవుతుంది. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై ప్రభుత్వ ఉన్నతాధికారులు, వైద్యాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని మేధావి వర్గాలు, ప్రజలు, ప్రజాసంఘాల నేతలు వేడుకుంటున్నారు.





# వంగపల్లిలో మోసపూరిత వ్యాపారులకు అడ్డుకట్ట వేసిన పత్తి రైతులు

**- ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్ స్కామ్ బట్టబయలు**

**- ఇద్దరి పై కేసు నమోదు**

**- సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం వంగపల్లిలో పత్తి రైతులు తమ బకాయిలు లేకుండా మోసం చేసేందుకు ఎలక్ట్రానిక్ తూకంలో తారుమారు చేస్తున్న ఇద్దరు పత్తి కొనుగోలు మోసగాళ్ళ వ్యాపారులను పట్టుకోని పోలీసులకు అప్పగించారు. సబ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, తూనికల కొలతల శాఖ జిల్లా అధికారిణి శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం.... అంబాల గ్రామానికి చెందిన గుండ్ర రాజ్ కుమార్, పంగిడిపల్లి గ్రామానికి చెందిన సానబోయిన అశోక్, ఇద్దరు యువకులు గత కొద్ది కాలంగా పత్తి కొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఒక ట్రాలీ ఆటో ఏపి 36 వై 3846 ట్రాలీలో ఊర్లలో తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారు. అయితే శుక్రవారం వంగపల్లి గ్రామానికి చెందిన కొలిపాక కుమారస్వామి అనే రైతు డబ్బులు అవసరానికి పండించిన పత్తిని అమ్మేందుకు సిద్ధపడ్డాడు. పత్తి కొనుగోలు చేసే ఈ యువకులకు శుక్రవారం పత్తి అమ్ముతుండగా ఎలక్ట్రానిక్ కాంటాలో మోసాన్ని గమనించాడు. రైతు ఇదేంటని ప్రశ్నించి యువకుని జేబులు పరిశీలించగా అందులో రిమోట్ కార్ కి ఉంది. దానితో ఆపరేట్ చేయగా ఒక్కసారి 10 కిలోలు మరోసారి 10 కిలోలు బరువు తగ్గడంతో రిమోట్ ద్వారా మోసం




చేస్తున్నారని గమనించిన రైతు పోలీసులకు సమాచారం అందించగా యువకులను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. కొలిపాక కుమారస్వామి వంగపల్లి వాస్తవ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ రకంగా బెజ్జంకి రాములు అను రైతు వద్ద కూడా కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అట్టి వేయింగ్ మిషన్ ను మేము కూడా తనిఖీ చేయగా సెన్సార్ రిమోట్ నొక్కిన ప్రతిసారి ఉన్న దానికంటే పది కిలోలు తక్కువ చూపిస్తుందని ఫిర్యాదు పై ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసి ఆటో ట్రాలీ ని సీజ్ చేశారు. ఈ విషయమై కొలతలు, తూనికలు శాఖ అధికారి అయిన ఇన్స్పెక్టర్ స్రవంతి కి సమాచారం ఇవ్వగా వారు వచ్చి వేయింగ్ మిషన్ తనిఖీ నిర్వహించి వేయింగ్ మిషన్ ను సీజ్ చేయడం జరిగిందని సిఐ హరికృష్ణ తెలిపారు.

# అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎబివిపి రాస్తారోకో

**- పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్**

**- విద్యార్థులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేసిన పోలీసులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకోకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం 7800 కోట్ల పెండింగ్ ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించారు. రాజీవ్ రహదారిపై పెద్దపల్లి వద్ద రాస్తారోకోతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు దాదాపు 7800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా వివిధ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఉందని, మరోవైపు తెలంగాణలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా రంగం మీద ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన ఆనరు. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, స్కాలర్‌షిప్‌లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే సర్టిఫికేట్లు అవసరం ఉన్పటికీ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని, లేకపోతే సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ, అజయ్, ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ ఓమేష్, ఎస్‌డిఎఫ్ జిల్లా కన్వీనర్ రిషి, నగర కార్యదర్శులు అరవింద్ వంశీ, నాయకులు సందీప్, గణేష్, విక్రాంత్, దినేష్ విద్యార్థులున్నారు. కాగా పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, ఎఎస్ఐ రామస్వామి అక్కడికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

# వైభవోపేతంగా శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం

## -రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గోవిందా..గోవిందా గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం కమనీయం రమనీయం అత్యంత వైభవోపేతంగా సాగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా హరిహర దేవాలయం నుండి బయల్దేరిన స్వామివారిని రథోత్సవంపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్‌లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు గ్రంధాలయ చైర్మన్‌లను ఆలయ పురోహితులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి వారిని ఘనంగా సన్మానించారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బ్రహోత్సవాలను పుస్కరించుకుని స్వామివారి రథోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా వారికి ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఆలయ కమిటి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అదేవిధంగా రథోత్సవంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో పలు దుకాణాలతో జాతర సందడి నెలకొంది.





## నేరాలు-దారుణాలు

### ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడి మృతి

పెగడపల్లి అక్టోబర్ 18, ప్రభాతవార్త :



మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం మల్లయ్య(67) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడని పెగడపల్లి ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. గురువారం రోజు రాత్రి సమయంలో ఇంటి సమీపంలో ఉన్న బావిలో పడి నీటిలో మునిగి మృతి చెందాడని మృతుని భార్య ఎట్టెం లచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికిరన్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

పెగడపల్లి అక్టోబర్ 18, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ అలువాల రమ్య (29) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిదందని ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. ఈ నెల 13న మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలో రెండు మోటర్ సైకిళ్ల ఢీకోనటంతో దంపతులు అలువాల విష్ణు, రమ్యకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో గురువారం మృతి చెందింది. ఆమె భర్త విష్ణు కాలు, చేయి విరగటంతో చికిత్స తీసుకుంటున్నాడు.

### తాళం వేసిన ఇంటిలో చోరి

**-రెండున్నర తులాల బంగారం అపహరణ**

**-కారును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన దొంగలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముస్తాఫ నగర్ గ్రామానికి చెందిన కొరిపెల్లి నారాయణరావు ఇంట్లో గురువారం రాత్రి చోరి జరిగింది. ఇంటికి తాళం వేసి ఊరువెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళం పగులకొట్టి ఇంటిలో ఉన్న రెండున్నర తులాల బంగారం, రూ. 5వేల నగదును అపహరించారు. ఇంటి ముందు ఉన్న కారును అపహరించేందుకు ప్రయత్నించారు. కారును తీసుకెళ్లే ప్రయత్నంలో కారు ఇంటి ముందు ఉన్న మురికి కాల్వలో పడడంతో అక్కడే వదిలి వెళ్లారు. ఇరుకు సందులో నుంచి కారు తీసుకెళ్లే యత్నంలో కారు అక్కరకు రాకుండా చెడిపోయింది. జరిగిన సంఘటనపై ఇంటి యజమాని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇదే రోజు రాత్రి గ్రామంలోని గొల్లపల్లి నరేష్‌గౌడ్ పాన్‌షాప్‌లో చోరి జరిగి షాప్‌లో సామాగ్రితో కలిపి దాదాపు రూ. 20వేల వరకు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వివిధ సంఘటనలో జరిగిన దొంగతనాలపై అక్కడున్న సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తు తెలియని వ్యక్తులకై అన్వేషిస్తున్నారు.

### బిఆర్ఎస్ నేత అనారోగ్యంతో మృతి

**- భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రె దేవరాజ్ అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మల్లారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోని మృతికి గల కారణాలను తెలుసుకోని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, నేతలు సంది సమ్మిరెడ్డి తో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిబ్బంది చేతి వాటం ? మిషన్ భగీరథ నీటి చౌర్యం

**-నెలల తరబడి భగీరథ వాటర్ ఎటు పోతుంది ?**

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలో మిషన్ భగీరథ అధికారుల, సిబ్బంది లీలలు ఒకటి కాదు, అడుగడుగున అలసత్వం, నిర్లక్ష్యమే కనిపిస్తుంది. పై చిత్రంలో చూడండి చిగురుమామిడికి వెళ్ళే ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఓ మిషన్ భగీరథ గేట్ వాల్ నుండి యథేచ్ఛగా విద్యుత్ మోటర్ పంపు పైపు సైజ్‌లో గత కొన్ని నెలల నుండి నీటి చౌర్యం జరుగుతుంది. ఈ దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు శుక్రవారం రోజున చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఈ నీటి చౌర్యం గత కొన్ని నెలల నుండి గుట్టు చప్పుడు కాకుండా జరుగుచున్నదని సమీప రైతులు ప్రభాతవార్తకు చెబుతున్నారు. ఈ తతంగంలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది చేతివాటం ఉన్నదని, మేము ఏమి పాపం చేశామని మాకు కూడా పంట పొలాలకు మిషన్ భగీరథ వాటర్ కావాలని అంటున్నారు. గేట్‌వాల్ పై నుండి వచ్చే నీటి వేగం బయటకు కనిపించనివ్వకుండ బట్టను కప్పి ఉంచిన దృశ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు త్రాగునీటి



నిమిత్తం సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ఇలా చౌర్యానికి గురి కావాల్సిం దేనా అని మండల ప్రజలు అంటున్నారు. ఇలా నీరు వృథాగా పోతున్నా పట్టిం చుకోని మిషన్ భగీరథ అధికారులను, చేతి వాటం పొందుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సమీప ప్రాంత రైతులు కోరుతున్నారు.

---

# కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి

**పాలకుర్తి, ప్రభాత వార్త:**



కార్మికుల శ్రేయస్సు కోసం అధ్యక్షులు కౌశిక హరి నాయకత్వంలో తమ యూనియన్ నిరంతరం శ్రమిస్తుందని కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, రామగుండం టిఆర్ఎస్ సమన్వయ కమిటి నాయకులు యూనియన్ కార్యవర్గ సభ్యులు బత్తిని సతీష్ తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కౌశిక హరి యూనియన్ పగ్గాలు చేపట్టినప్పటి నుండి కార్మికుల శ్రేయస్సు కొరకు పారదర్శకంగా కృషి చేస్తున్నారని అన్నారు. గెలిచిన అనతి కాలంలోనే పలు సమస్యలను పరిష్కరించి కార్మికులకు అన్యాయం జరగకుండా అర్హులైన కార్మికులందరికి బేసిక్ పదోన్నతులు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. 18 మంది కార్మికులకు బేసిక్ రావడం పట్ల కార్మిక లోకం సంతోషం వ్యక్తం చేస్తుందని నాయకులు మాదాసు శ్రీనివాస్, ముల్కల కొమురయ్య, బత్తిని సతీష్ వివరించారు. అర్హులైన కార్మికుల పిల్లలకు కూడా ఉపాధీ మార్గాన్ని కౌశిక్ హరి నాయకత్వం చేపట్టిందని వారు స్పష్టం చేశారు. కార్మికుల మద్ధతు యాజమాన్యం సహకారం వల్లనే తమ యూనియన్ పలు డిమాండ్లను సాధించిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ యూనియన్ న్యాయమైన డిమాండ్ల ను అమలు అయ్యే విధంగా సహకరించిన యజమాన్యానికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

**పదోన్నతులలో పారదర్శకత....**

రాంగోపాల్ మెకానికల్ డిపార్ట్‌మెంట్ కౌశిక హరి నాయకత్వంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్మికులకు సంబంధించిన డిమాండ్ల విషయంలో చేస్తున్న పోరాటం పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బేసిక్ పదోన్నతుల విషయంలో పూర్తి పారదర్శకత కు పెద్దపీట ఇవ్వడం జరిగిందని, ఎక్కడ కూడా అన్యాయం జరగలేదని, అర్హులైన 18 మంది కార్మికులకు బేసిక్ లు రావడం విషయంలో కార్మిక లోకం సంతోషం వ్యక్తం చేస్తుందని మెకానికల్ డిపార్ట్‌మెంట్ కు చెందిన రామ్ గోపాల్ అభిప్రాయపడ్డారు.

---

# గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో ఘనంగా పౌర్ణమి పూజ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా పౌర్ణమి పూజ చేపట్టారు. గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహించి, దుర్గాదేవి నవరాత్రి ఉత్స వాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన దాతలు, పాత్రికేయ మి త్రలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఒడి బియ్యంతో అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేష్ నవదుర్గా మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్స రం దుర్గాదేవి ఉత్స వాలు ముగిసిన అనంతరం కోజగిరి పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్స వాలకు సహకరించిన దాతలు, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ గణేష్ నవదుర్గా మండలి అధ్యక్షుడు కటుకం గణేష్, ఉపాధ్యాకులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి ప్రభాకర్, కటుకం గంగారాం, సంకు అశోక్, కస్తూరి రాజేశ్వర్, రమేష్, నందీశ్వర్, కార్తీక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పై అవగాహన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సబిత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, చంటి పాపలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి నాగార్జున, ఇంచార్జీ ఎంపిడివో నరేందర్, వైద్యాధికారి శ్రావణ్ కుమార్ లు హాజరై మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అర్హులైన గర్భిణీ స్త్రీల కు, చంటి పిల్లల తల్లులు అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్య రక్షణ కోసం చంటి పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగార్జున, ఇంచార్జీ ఎంపిడివో నరేందర్, డాక్టర్ సన, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం న్యూఢిల్లీ, ఇండియా సమావేశంలో జ్యోతిరావుపూలే, బాబా సాహెబ్ అంబేడ్కర్, కొమురం భీమ్, అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తారని ఆల్ ఇండియా తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో కోరుట్లకు చెందిన సిహెచ్.నాగనిర్మల, జగిత్యాల అధ్యక్షురాలిగా శ్రావణిని జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ నియామక పత్రాలని అందజేశారు.

# మహిళా శిశుకేంద్రంలో మౌళిక వసతులు..

## -మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ ప్రభాత వార్త:**



ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు కేంద్రంలో మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మహిళా శిశు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సంద ర్భంగా అదికారులతో కలిసి ప్రాంగణంలోని భవనాలను,ఇటీవల చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శిశుకేంద్రంలో వసతుల కల్పనతో పాటుగా వసతి గృహం ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందన్నారు.ఇందుకు సంబందించిన అంచనాలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆధేశించారు.అంచనాలను తయారు చేస్తే మంజూరు చేయిస్తనన్నారు. ఎమ్మెల్యే వెంట విధ్యా,సంక్షేమ మౌలక వసతులఅబివృద్ది సంస్ద కార్యానిర్వహక ఇంజనీర్ అనితా సంగ్నాథ్,సీనీయర్ అసిస్టెంట్ సుదా,అకౌంటెంట్ రాజా కిషన్‌రెడ్డి,వార్డెన్‌లు రేణుక, తిరుమల ఉన్నారు.

కోరుట్ల వార్త



# శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీసాయిరామ హుండీల లెక్కింపు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ లెక్కింపులో రూ. 86వేల 506 ఆదాయంగా సమకూరింది. అలాగే పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో మహామండపంలో హుండీలను విప్పి లెకి ్కంచగా రూ. 2లక్షల 26వేల 886లు ఆలయానికి ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ జగిత్యాల డివిజన్ ఇన్స్ పెక్టర్ ఎం.రాజమౌళి, ఈఓ విక్రమ్, కార్యనిర్వాహణాధికారి కాంతరెడ్డి, అర్చకులు నరసింహాచారి, జూనియర్ అసిస్టెంట్ నర్స య్యా, సిబ్బంది గంగాధర్, రాజేందర్, శ్రీలలిత సేవా ట్రస్టు సభ్యులు లక్ష్మీ, ఇందిర, ఎతిరాజం నర్స య్యా, ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ గణితఫోరం రాష్ట్ర సలహాదారునిగా రాంప్రసాద్

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**



తెలంగాణ గణితఫోరం రాష్ట్ర సలహాదారులుగా పట్టణానికి చెందిన చౌడరపు రా ంప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి నియామకం పట్ల కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండల విద్యాధికారులు గంగుల నరేశం, లోకిని శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, బండారి మధు, మాజీ జిల్లా సైన్స్ అధికారి బాజి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌రావు, మోటూరి రవీందర్, కోరుట్ల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్, నల్ల శంకర్, మండల విద్యాధికారి ఆంధ్రయ్యలు అభినందనలు తెలిపారు. గణిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యవర్గంతో అందుబాటులో ఉంటానని, ప్రతి పాఠశాలలో గణిత లాబరేటరికీ ప్రభుత్వం నిధులు సమకూర్చాలని తెలిపారు.

# ఘనంగా సంజయ్ జన్మదిన వేడుకలు

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వర్దినేని నాగేశ్వర్‌రావు, సబ్బాని గంగు, రవి, శంకర్, సంజీవ్, కిరణ్, గంగారెడ్డి ప్రసాద్, ధనుంజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల విద్యాధికారులు,జిల్లా పరీక్షల బోర్డు అధికారిపై ఆర్జేడికి ఫిర్యాదు

**యుఎస్పీసీ జగిత్యాల జిల్లా కమిటీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని ఇద్దరు మండల విద్యాధికారులు,డిసిఇబి సెక్రెటరీ,జిల్లా సైన్స్ అధికారిల ప్రవర్తన అక్షేపనీయంగా ఉందని జిల్లా యుఎస్పీసి కమిటీ పాఠశాల ఆర్జేడి వరంగల్‌కు ఫిర్యాదు చేశారు.జిల్లాలో ఈ మద్యనే పిఆర్టీయు జిల్లా సర్వసభ్య సమావేశంలో జగిత్యాల రూరల్,గొల్లపల్లి మండల విద్యాధికారులు,జిల్లా డిసి ఇబి సెక్రెటరీ,జిల్లా సైన్స్ అధికారి బ్యాడ్జీలు,సంఘం కండువాలు ధరించి పాల్గొనడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం కావడం వల్ల వారిపై చర్యలు తీసుకోవాలని స్కూల్ కాంప్లెక్సు సబ్జెక్టు ఉపాద్యాయుల సమావేశంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన వ్యక్తికి డిసిఇబి సెక్రెటరీ మనోహర చారి ప్రభుత్వ శిక్షణ కార్యక్రమంలో సన్మానం చేయడం నిబంధనలకు విరుద్ధం అని ఇలాంటి చర్యలు విద్యారంగంలో పెను పోకడలకు దారి తీస్తాయని కావున విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యుఎస్‌పిసి డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు తిరుకోవెల శ్యామ్‌సుందర్,డిటిఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,బిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల శంకర్‌బాబు,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

**-స్టేట్ టీచర్స్ యూనియన్ డిమాండ్**

సారంగాపూర్,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాద్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సారంగాపూర్ మండలంలో పలు పాఠశాలల్లో ఉపాద్యాయుల నుండి స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం అలాగే ఎమ్మెల్సీ ఓటరు నమోదు ధరఖాస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా నాయకులు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్,జిపిఎఫ్,సరెండర్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బిఈడి పూర్తిచేసిన ఎస్జీటి ఉపాద్యాయులకు సైతం పిఎస్ హెచ్‌ఎం పదోన్నతులు ఇవ్వాలని,స్కావెంజర్ల నియామకంపై ఏర్పడిన సందిగ్ధతను పరిష్కరించాలని అప్ గ్రేడేషన్‌కు ముందు ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పండిత,ఎస్జీటి ఉమ్మడి సీనియారిటీ పరిగణనలోకి తీసుకొని భర్తీ



చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ఉపాద్యాక్షులు జోగ రవి,మండల శాఖ అధ్యక్షులు గుండెల నరేష్,విద్యామణి కృష్ణ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని గుల్లకోట గ్రామంలో శుక్రవారం రోజున ప్రజల వద్దకే పాలన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు గుల్లకోట గ్రామానికి చెందిన చెందిన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బీసగోని సత్యంగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్యగౌడ్,గ్రామ ఉపాద్యాక్షులు గోనే సంతోష్‌గౌడ్,గొల్లపల్లి శంకరయ్య,వనం భీమరాజు,గోన తిరుపతి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాలలోని ఎస్‌కెయన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్ 14,అండర్ 17 బాలికలకు నిర్వహించినట్లు



జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ఇందులో గెలుపొందిన విజేతలకు ఎస్‌కెయన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్,మెడల్స్‌ను అందజేశారు.ఈ పోటీల నిర్వహణలో జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్,పేట అధ్యక్షులు విశ్వప్రసాద్,కార్యదర్శి అశోక్,పిడిలు కృష్ణప్రసాద్,అంజయ్య,పుష్పలత,వెంకటలక్ష్మి,సాగర్,వేణు,భాస్కర్,భూమేష్, అంజయ్య పాల్గొన్నారు.

# నిరాధరిస్తున్న కన్న కొడుకు

**-సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌ను ఆశ్రయించిన వృద్ధురాలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గాజుల శంకరవ్వ(76) అనే వృద్ధురాలిని కన్న కొడుకున్నా అతను నిరాధరిస్తూ పోషణ,వైద్య ఖర్చులు పెట్టకపోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితిలో జగిత్యాలకు వచ్చి సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్‌కుమార్‌ను ఆశ్రయించింది.ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని,ప్రతి రోజు తిడుతూ,చేయి చేసుకుంటున్నారని,మరణించిన తన భర్తపేరు మీద పట్టా భూమి 0.28 గుంటలు అక్రమంగా పట్టా చేసుకున్నారని రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది.ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేయగా ఆమె కొడుకు,కోడలుపై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్‌హుస్సేన్,తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,కండ్లే గంగాధర్,పబ్బా శివానందం,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.స్థానిక ఆర్ఎంపి సంఘ భవనంలో సమావేశమైన విశ్వహిందూ పరిషత్ బాద్యులు వాల్మీకి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ప్రాంత తొలిసారిగా బెల్ల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని అందుకు వాల్మీకిచే నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ కస్తూరి రాజన్న,మామిడాల రవీంధర్, వెలుగందుల బుచ్చన్న,ఎనగందుల నాగభూషణం,ఓగేటి అంజన్న, చుంచుకాల కిషన్,గాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కరాటే ఎంపిక పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జిల్లాస్థాయి కరాటే ఎంపిక పోటీలు అండ్ 14,అండర్ 17 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ఈ పోటీల్లో 300 మంది బాల బాలికలు పాల్గొన్నారు.ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్ తెలిపారు.నిర్వహణలో పిడిలు శ్రీనివాస్,కోటేశ్వరరావు,దయాకర్,విజయ,యమున,కరాటే ఇస్ట్రక్చరర్ శ్రీను పవన్,రమేష్‌లు పాల్గొన్నారు.

# అంతర్గ్గామలో కుటుంబ పరామర్శ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల రూరల్ గ్రామం అంతర్గామలో మాజీ ఎంపిటిసి చిన్నవేని సురేష్ తండ్రి చిన్నవేని ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో సంజయ్‌కుమార్ వెంట కొట్టాల మల్లారెడ్డి,క్యాథం రాజిరెడ్డి,నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

సారంగాపూర్,ప్రభాతవార్త :

మండలంలోని రంగంపేట గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణానికి కోటి 65 లక్షలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు రంగపేట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణంకై 1.65 కోట్లు మంజూరు చేసినందుకు సిఎంకు,ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొండ రామచంద్రారెడ్డి,కోనాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల జమునరాజిరెడ్డి,రంగపేట మాజీ ఎంపిటిసి సభ్యులు విమల సుధాకర్,ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి,దుబ్బరాజన్న, మాజీ ధర్మకర్త వాసం శ్రీనివాస్,మండల సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పార్క్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ టి. మోహన్**

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని అంబేద్కర్ పార్కును ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ టి. మోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో పారిశుద్ధ్య సిబ్బందితో పెరిగిని పిచ్చిమొక్కలను తొలగించి, గడ్డిని కటింగ్ చేయించి సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హైవే డివైడర్ పైన నాటిన మొక్కలకు నీరు పట్టించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని కోరారు. నేషనల్ హైవే డివైడర్‌లపై ఎప్పటికప్పుడు గడ్డిని తొలగిస్తూ చెట్లను సర్వసుందరగా తీర్చిదిద్దుతామని, మెట్‌పల్లి మున్సిపాలిటీని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డ్రై డే పురస్కరించుకొని పాడైపోయిన కుండీలలో ఉన్న నీటి నిల్వను తొలగించి బోర్లా పెట్టించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి వద్ద నీటి నిల్వ ఉంచవద్దని, పరసిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ, మలేరియా



వ్యాధులు రాకుండా ఆంటీ లార్వా స్ప్రే ప్రతి రోజు ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

**- అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్**

ఎలిగేడు, ప్రభాతవార్త :

మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పొగడ్బందీ చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీసేవా కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ బషీరుద్దీన్, నాయబ్



తహసీల్దార్ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నెరవట్ల దుర్గస్వామి 32 సంవత్సరాల యువకుడు అనారోగ్యంతో మరణించాడు. దహన సంస్కారాలకు డబ్బులు లేకుంటే మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆర్థిక సహాయం అందించారు. మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ఎస్సీ కుల పెద్ద మనుషులు నేరువాట్ల సాగర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నేరువాట్ల ఆనంద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మొదంపల్లి గంగయ్య, ఎదుల్లా అంజయ్య, బెజ్జంకి సంతోష్, మానుమండ్ల మల్లేశం, నేరువాట్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 5లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించేందుకు సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5లో జిఎం డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్. బలరాం సందేశాత్మక వీడియోను కమిటీ సభ్యులు ప్రదర్శించారు. అనంతరం మల్టీడిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్ఓఎం రమేష్‌బాబు, మెనేజర్ అనిల్ గబాలే, అధికారుల సంఘం ప్రతినిధి పెరుమాండ్ల శ్రీనివాస్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రభుదాస్, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజన్న, డివి రావు, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, ఉద్యోగులున్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**- డీఎస్పి ఉమామహేశ్వరరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడలతో దేహదారుడ్యం పెంపొందడంతో పాటు, చెడు వ్యవనాలను దూరం చేస్తాయన మెట్‌పల్లి డీఎస్పి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ నెల 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మినీ స్టేడియంలో మెట్‌పల్లి సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్ళవద్దని, సైబర్ నేరాలకు పాల్పడి జీవితం పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ఎస్సైలు చిరంజీవి, రాజు, కిరణ్‌కుమార్, అనిల్, ప్రొబేషనరి ఎస్సై సతీష్, పీఈటీలు అల్‌రౌండర్ గంగాధర్, ఎంఎ బారి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మల్లాపూర్, ప్రభాతవార్త :



జాతీయ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో పశువైద్యాధికారి అశోక్ గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 550 గేదెలకు, పశువులకు ఉచితంగా గాలికుంటూ వ్యాధి వేశామని అన్నారు. ఈ వ్యాధి వలన పశువులు తీవ్ర జ్వరము, నోటి నుండి చొంగ కారడం, నోటిలో పుండ్లు కావడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయన వ్యాధి వైరస్ వలన వస్తుందన్నారు. కాబట్టి ఒక పశువు నుండి ఒక పశువుకు సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వ్యాధి సోకుతే తీవ్రంగా నష్టపోతారని అన్నారు. గ్రామంలో ఉన్న రైతులు అన్ని రకాల పశువులకు గాలి కుంటూ వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగిందన్నారు. పశువు పోషకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించి తమ పశువులను కాపాడుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవీందర్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి, మల్లాపూర్ మండల కేంద్రాలతో పాటు ఆత్మకూర్, జగ్గాసాగర్, రాఘవపేట గ్రామాలలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. తదనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సద్భావన పురస్కారాలకై దరఖాస్తుల ఆహ్వానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

స్రవంతి నృత్య కళానికేతన్, సృజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జ్ఞాపకార్థం ఆమె జయంతి నవంబర్ 19వ తేదీన వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నిష్ణాతులైన వ్యక్తులకు, స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి ఇందిరా గాంధీ సద్భావన పురస్కారాలు అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ తెలిపారు. కవులు, కళాకారులు, విద్య, వైద్య, నాటకరంగం, వృత్తి కళాకారులు, స్వచ్ఛంధ సంస్థలు, కళా సంస్థలు, కార్మిక రంగాలు, అల్లికలులో ఎవరెవరూ ఏయే రంగాలల సేవలందిస్తున్నారో వారు వారి కార్యక్రమాల ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్‌లు అన్ని వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులకు చివరి తేది. 15-11-2024లోపు దరఖాస్తులను కోటగిరి హిల్స్ ఇంటి నెం. 2-1-203/5, దుబ్బవాడ, మెట్‌పల్లి, జిల్లా. జగిత్యాల, తెలంగాణ అడ్రస్‌కు పంపించాలని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9948958815 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.




# విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కొనరావుపేట మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీల్లో ఆకస్మిక తనిఖీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పాఠశాలలో, కాలేజీలో ఏమైనా ఇబ్బంది ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని చెప్పడంతో నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్‌కు బోర్ మోటార్, వంట గది షెడ్డు మంజూరు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వఉండకుండా చూసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్‌చల్లించాలని, మోడల్ స్కూల్ పరిసరాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చుట్టూ పక్కల ఉన్న పిచ్చి మొక్కలను, కట్టెలను తొలగించాలని ఆదేశించారు. కళాశాలల్లో చదివే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పదిలో 10జీపిఎ సాధించాలని, అలా సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రితో సన్మానం చేయిస్తానని అన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మండల పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్లు, అధికారులతో సమావేశమయ్యారు. ఆయా గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల దసరా, బతుకమ్మ పండుగ విజయవంతంగా నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్‌ఛార్జిలుస్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా గ్రామాల్లోపారిశుద్ధ్య నిర్వహణ, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని, ప్రతి వీధులలో, ప్రధాన కూడళలలో వీధి లైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సూచనలను, సలహాలను పాటిస్తూ ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్ మూర్తి, ఏఈ కల్పన, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య, గొట్టె రుక్మిణి, శ్రీధర్, సదానందం, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్ర పటాలకు పాలాభిషేకం

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ వద్ద కల్వర్టు నిర్మాణానికి 62లక్షలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి హనుమాన్ టెంపుల్ మీదుగా ఇంద్ర చౌక్ వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 50లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రామకృష్ణాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో నేడు నిధులు మంజూరయ్యాయని అన్నారు. ప్రజలకు మాట ఇచ్చి సంవత్సరం లోపే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచుతున్న దీనికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెలుకల తిరుపతి, సామ మోహన్, కొమురె శంకర్, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, దాసరి గంగారాజం, లచ్చిరెడ్డి, మహేష్, యాదయ్య, గంగాధర్, శ్రీనివాస్‌తో పాటు తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ శుక్రవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కొనుగోలు పూర్తయ్యేవరకు కేంద్రాలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డిసిఒ రామకృష్ణ, తహసీల్దార్ లగిశెట్టి భూపతి, సింగిల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దళారులను ఆశ్రయించ కుండా కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపు నిచ్చారు. ఐకెపి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం, మల్లారెడ్డిపేట గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసి తూకంలో మోసం చేసి దోపిడికి పాల్పడిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలా కాకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి ఒక్క రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి వర్స హన్మాండ్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, సీసీ వరలక్ష్మిలతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై కళాకారుల అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో ఉన్న ప్రతీ ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బంది అందించాలని, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగాఉండాలని, తగు జాగ్రత్తలను పాటించాలని, అదేవిధంగా స్వచ్ఛదనం, పచ్చదనం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంల సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ప్రజలు, అధికారులున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన చెరుకుపల్లి మల్లవ్వకు సిఎం సహాయ నిధి నుంచి 60వేల రూపాయల విలువైన చెక్కు మంజూరు కాగా, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లబ్దిదారురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జోగ్రిగా వెంకటేశం, జిల్లా నాయకులు నాలుక సత్యం, మాజీ ఎంపిటిసి పల్లె మంజూల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మంతెన నరేష్, యూత్ అధ్యక్షులు నాలుక వేణు, నాయకులు చెరుకుపల్లి మాధవ రెడ్డి, చెరుకుపల్లి భాస్కర్ రెడ్డి, చెరుకుపల్లి లచ్చిరెడ్డి, పారిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి మల్లయ్య, పల్లం లింగయ్య, నాలుక ప్రశాంత్ తదితరులున్నారు.

# విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు దోహదం

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడలతో విద్యార్థులు శారీరక మానసిక వికాసం మరియు వినయాన్ని అలవర్చుకోవడమే కాకుండా భవిష్యత్తును మలుపు తిప్పడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రికెట్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కో-ఆర్డినేటర్ పాక ధర్మపురితో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# సిసిఐ కొనుగోళ్లతో.. పత్తి రైతులకు మద్దతు ధర..

## జమ్మికుంట మార్కెట్ యార్డును సందర్శించిన వరంగల్ బ్రాంచి మేనేజర్ అర్జున్ ఎస్‌దావే..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోళ్లతో పత్తి రైతులకు మద్దతు ధర లభిస్తుందని వరంగల్ సిసిఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మార్కెట్ యార్డును సందర్శించడంతో పాటు మార్కెట్‌కు వచ్చిన కొత్త పత్తిని పరిశీలించి, వేలం పాట జరుగుతున్న తీరును చూడడంతో పాటు రైతులు తీసుకువచ్చిన పత్తిని స్వయంగా పరిశీలించారు. జమ్మికుంట పట్టణంలో పత్తి కొనుగోళ్లకు ఏడు జిన్నింగ్ మిల్లులను నూటిపై చేయగా, జిన్నింగ్ మిల్లులను సిసిఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్‌తో కలిసి సందర్శించారు. జిన్నింగ్ మిల్లుల యందు వేబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఈక్విప్‌మెంట్ అన్ని సరిగ్గా ఉన్నయా లేదా తనిఖీ చేసారు. మార్కెటింగ్ శాఖ వారిచే స్టాఫ్‌వేర్ ఇన్‌స్టాలేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌చే చేయబడిన మిల్లులను సమగ్రంగా పరిశీలించి, యజమానుల దగ్గర నుండి వివరాలను ఆరా తీసారు. అనంతరం సిసిఐ మేనేజర్ అర్జున్ ఎస్ దావే మాట్లాడుతూ వరంగల్ బ్రాంచి పరిధిలో 148 సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండబెట్టి శుభ్రపరిచి, తేమ శాతం 8-12 వచ్చే విధంగా ఆరబెట్టాలన్నారు. రైతులు గ్రామాలలోని దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నేరుగా పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించాలన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే రైతులు తమ వెంట అదార్ జిరాక్స్, పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్, ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, అధార్‌తో అనుసంధానం ఉన్న సెల్ ఫోన్‌కు ఓటిపి వచ్చే ఫోన్‌ను తమ వెంట తీసుకుని రావాలన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, మరికొద్ది రోజుల్లోనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు కనీస మద్దతు క్వింటాకు 7521 రూపాయలు చెల్లించేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, మార్కెటింగ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం, సెకండ్ గ్రేడ్ కార్యదర్శి రాజ, వ్యాపారులు ఆకుల రాజయ్య, ముక్క శివన్న, రావికంటి బాబన్న, అయిత యుగేందర్, శ్రీనివాస్, నారాయణలతో పాటు వ్యాపారులు, రైతులు పలువురు పాల్గొన్నారు.



# ఉద్యోగం సాధించిన యువకున్ని అభినందించిన ఎమ్మెల్యే

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లింగంపేటకి చెందిన నక్క రాజేష్ ఇటీవల ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్



విభాగంలో ఉద్యోగం సాధించి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంఆ కలువగా నక్క రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి,మాజీ కుమ్మరి సంఘం శ్రీనివాస్,కిషన్ లక్ష్మిరాజం,దేవేంధర్,జంగ గంగాధర్,కొత్తురి నర్సయ్య,కౌన్సిలర్ ముస్కు నారాయణరెడ్డి,బోనగిరి నారాయణ,దుమాల రాజ్‌కుమార్,రంగు మహేష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల విద్యుత్ ఏడి గా బాధ్యతలు చేపట్టిన రంగు మహేందర్

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల విద్యుత్ డివిజన్ ఏడి గా రంగు మహేందర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన సిహెచ్ బాలలింగం పెద్దపల్లి ఎంఆర్‌టి కి బదిలీ కాగా సిరిసిల్ల సెస్ నుండి మఎహేందర్ ని మల్యాలకి బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన మల్యాలలో బాధ్యతలు చేపట్టగా విద్యుత్ ఏఈ లు సబ్ ఇంజనీర్లు, సిబ్బంది బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా మల్యాల మండలంలోని రామన్నపేట విద్యుత్ ఏఈ వలబోజు శ్రీనివాస్ కూడా జగిత్యాల ఎంఆర్‌టికి బదిలీ అయ్యారు. ఆయన స్ధానంలో జగిత్యాల సర్కిల్ కార్యాలయం నుండి ఆకునూరీ శ్రీనివాస్ నియమించారు. కొడిమ్యాల మండలం పూడూరు ఏఈ శ్రీనాథ్, ఎంఆర్‌టి కి బదిలీ కాగా ఆయన స్ధానంలో ఆదిలాబాద్ జిల్లా నుండి నగేష్ నియమితులయ్యారు.



మల్యాల లైన్‌మెన్ బదిలీ....

కాగా మల్యాల మండల కేంద్రంలోని విద్యుత్ లైన్‌మెన్ శ్రీనివాస్ గొల్లపల్లికి బదిలీ కాగా మల్యాల కు రాయికల్ మండలం ఒడ్డే లింగాపూర్ లో పని చేసిన వేముల రఘుపతి ని మల్యాల లైన్‌మెన్ గా నియమించారు.

# అధికారులు వేధిస్తున్నారంటూ రైతు కుటుంబం ఆందోళన

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

వ్యవసాయ భూములకు దారి విషయంలో ఎస్సారెస్పీ,రెవెన్యూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ వేధిస్తున్నారంటూ తనకు నష్టం కలిగేలా వ్యవహరిస్తున్నారని బిబిరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం గొల్లపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని బిబిరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు నునుగొప్పుల గంగమల్లు తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన నాలుగున్నర ఎకరాల భూమిని సర్వేనెం.83లో సాగు చేసుకుంటున్నాడు.గత కొద్దిరోజుల క్రితం అట్టి వ్యవసాయ భూమి నుండి డి64/ఎ కాలువను తవ్వారు.కాలువ తవ్వకంలో భాగంగా ఆరు గుంటలు భూమి కోల్పోయామని మళ్లీ తమ భూమి నుండి కింది రైతులకు దారి ఇవ్వాలంటూ గత సంవత్సరం క్రితం నుండి సర్వే పేరుతో ఎస్సారెస్పీ అధికారులు వేధిస్తున్నారని కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అలాగే శుక్రవారం రోజున ఎస్సారెస్పీ,రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ఏకపక్షంగా తన పొలం నుండి దారి తీసే ప్రయత్నం చేస్తున్నారని రైతు కుటుంబం గొల్లపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.కొద్దిరోజుల క్రితం అందులో ఉన్న మామిడి చెట్లు సైతం తొలగించారని,ఇతర రైతుల భూములలో నుండి దారి తీసే అవకాశం ఉన్న అధికారులు తన భూమిలో నుండే మళ్లీ దారి తీసే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికే భూమి కోల్పోయానని రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఏకపక్షంగా వ్యవహరించకుండా తనకు న్యాయం చేయాలని అన్నారు.తహశీల్దార్ వరందన్ వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపచేశారు.



# మత్తు పదార్ధాలకు అలవాటు పడి ప్రాణాలు పొగొట్టుకోవద్దు....

## -- పోలీస్ కళాబృందం చే అవగాహన

*ఓదెల, ప్రభాత వార్త:*

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధీలోని ఓదెల మండల కేంద్రంలో ఎస్ఐ జి. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాకారులచే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాకారులచే పాటలతో ప్రజలను యువతను పాటల ఆకర్షలతో వారికి అవగాహన కల్పించారు. గంజాయికి, మత్తు పదార్ధాలకు అలవాటు పడవద్దని, వాటికి అలవాటు పడితే ఎన్నో అనర్ధాలకు కారకులుఅవుతారని, వివిధ కారణాల వలన ఆత్మహత్యలు చేసుకోని కుటుంబాన్ని వీధిపాలు చేయవద్దని, ముఖ్యంగా యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని, సైబర్ నేరాలు, మోసగాళ్ళ ఫోన్ కాల్స్, మేసేజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మహిళలకు రక్షణగా షీ టీంలు ఉన్నాయని, ఎలాంటి సమస్యలు వచ్చిన పోలీస్ శాఖకు 100 కు డయల్ చేయాలని, చట్ట ప్రకారం మీకు పోలీస్ శాఖ వారు రక్షణ కల్పిస్తారని, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని, కాలనీలో మరింత స్వీయ రక్షణ కొరకు సిసి కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. మైనర్ బాలికల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కనీసం పది సంవత్సరాలు గరిష్టంగా జీవితకాల శిక్ష, ఉరి శిక్ష పడుతుందని తెలుపుతూ తమ పిల్లలను ఎల్లప్పుడూ నేరస్థుల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, పిల్లలను స్కూల్ కు తీసుకెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు తల్లిదండ్రులు లేదా ఇంటి పెద్ద వారు జాగ్రత్త వహించాలని, ఎవరైనా తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు. అదే విధంగా పాటలతో యువతి, యువకులకు, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించిన పోలీస్ కళా బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. అశోక్ రెడ్డి, ఏఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం

## సంస్మరణ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా ఈనెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం,వ్యాసరచన పోటీలు,షార్ట్ పిలిమ్స్ ,ఫోటోగ్రఫీ పోటీలు,రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి ఆయుధాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.వ్యాసరచన పోటీల్లో భాగంగా తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో పాల్గొనాలని,మొబైల్ ఫోన్ వాడకం,డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంపై నా పాత్ర అంశాలపై రాయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు,మూఢ నమ్మకాలు,ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవలను షార్ట్ ఫిలిం వీడియోలను మొదటి మూడు ఫోటోలను వీడియోలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలిపారు.వీడియోలు ఈనెల 20.10.24 లోపు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందిచాలని అన్నారు.సైకిల్ ర్యాలీ,పోలస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరకు వెళ్లి వారి త్యాగాలను గుర్తుగా నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళాబృందంతో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.




## చదువుల తల్లీ సరస్వతికి ఎమ్మెల్యే కవ్వంపల్లి చేయూత...

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

మండలంలోని బాలయ్యపల్లి పంచాయతీ పరిధిలోని సాయబ్ పల్లెకు చెందిన ఎంబీఏ విద్యార్థి కామెర సమతకు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థికంగా చేయూతనందించారు.నేతకాని సామాజీకవర్గానికి చెందిన కామెర సంపత్ కుమార్తె సమతను కరీంనగర్‌లోని నిగమా కళాశాలలో ఏంబీఏ చదివిస్తున్నాడు.ఐతే ఫీజులు కట్టలేని పరిస్థితిలో కాలేజీ మానేసింది.కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రథమ సంవత్సరానికి సంబందించిన ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో సమత కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,తిరుమల్‌రెడ్డి,కొండల్‌రెడ్డి,జి. రాజేందర్ రెడ్డి,టీ.రాజేందర్ రెడ్డి,డాక్టర్ లక్ష్మణ్,ఆసిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల 35 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.డబుల్ బెడ్‌రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కోసం 14 కోట్ల రూపాయలు పనులు ప్రారంభం అయ్యాయని,15 కోట్ల సిఆర్ఆర్ నిదులు మంజూరుచేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.జగిత్యాల పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిదులు 4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.నియోజకవర్గానికి 75 కోట్ల ఆర్ అండ్ బి నిధులు మంజూరు చేస్తామని సిఎం హామీ ఇచ్చారని ప్రపోజల్స్ కూడా పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రామచంద్రారావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు బాల ముకుందం,నారపాక రమేష్,ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



## ఎల్ఆర్ఎస్ సర్వే జరుగుతున్న ప్లాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని తులసి నగర్‌లో జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణ సరళిని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శిఖం భూముల్లో లేని ప్లాట్లను,రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేని ప్లాట్లను రెగ్యూలరైజ్ క్రమబద్ధీకరణ చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ కమీషనర్ చిరంజీవి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్,మున్సిపల్,రెవెన్యూ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

*రాయికల్, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ భూములను కలెక్టర్ జగిత్యాల ఆర్డీఓతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ మధుసూదన్, రాయికల్ మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నాయకులకు పాలాభిషేకం

*కథలాపూర్, ప్రభాతవార్త*

రోడ్ల విస్తరణ రోడ్డు మరమ్మత్తులకై వేములవాడ నియోజకవర్గానికి రూ. 15వందల కోట్ల నిధులు మంజూరయ్యాయి. కథలాపూర్ మండలంలోని కోరుట్ల-కథలాపూర్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ అలాగే జూనియర్ కాలేజీకి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. 1కోటి 30లక్షలు, దూలూర్ మహాలక్ష్మీ



టెంపుల్ నుండి తక్కలపల్లి వెళ్లే దారిలో హైలేవల్ బ్రిడ్జీ నిర్మాణానికై రూ. 85లక్షల నిధుల మంజూరయ్యింది. ఇందుకు కృషి చేసిన ఎమె మ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్ మంత్రి సీతక్క, పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం గత ప్రభుత్వ హయంలో ఎన్నోమార్లు వర్షాకాలంలో నడవడానికి కూడా వీలు లేకుండా విద్యార్థులు నానా అవస్థలు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, సత్యనారాయణ, హరిప్రసాద్, నారాయణరెడ్డి, ఆకుల సంతోష్, ధనుంజయ్‌రెడ్డి, రవి, లింగారావు, నర్సారెడ్డి, చౌదరి, చిన్నారెడ్డి, స్వామిరెడ్డి, మోహన్, అశోక్, శంకర్, చారి, మహేష్, శ్రీనివాస్, మల్లేశ్, కృష్ణ, నర్సయ్య, గోరెమియా, రాజరెడ్డి, కుంటరెడ్డి, సతీష్

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణారావు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం అయిన చీటి రామకృష్ణారావు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లి లో శుక్రవారం ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 20 మంది మహిళలకు కుట్టు మిషన్లతో పాటు 50 మంది మహిళలకు పలు రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోహియా, ఎడిబుల్ ఆయిల్ సీఈవో సిద్దాంత్, లోహియాగా ఆయిల్ పామ్ అడ్వైజర్ రంగనాయకులు, మేనేజర్ విజయ్ భరత్, ఉద్యానవన శాఖ మండల అధికారి అనిల్ కుమార్ లు మహిళల ఆర్థిక అభివృద్ధికి వివిధ రకాల పండ్ల తోటలను అభివృద్ధి చేయాలని అవగాహన కల్పించారు. మాజీ ఎంపిపి దొంగ ఆనంద రెడ్డి, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ నవ్య, సిస్టర్ వెలాంగిని, సంస్థ ప్రతినిధులు



మర్రి మల్లేశం, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఐకెపిసిసి ప్రభాకర్, సిఏ రజిని పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంతటి అన్నయ్య గౌడ్

- విద్యార్థి దశ ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ పార్టీలో
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనుచరుడిగా గుర్తింపు
- కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగిన అన్నయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బిసి ముద్దుబిడ్డ, మాజీ సర్పంచ్, ఉమ్మడి సర్పంచ్‌ల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా, సింగల్ విండో చైర్మన్‌గా, సర్పంచ్‌గా, తన సతీమణి అంతటి పుష్పలతను కూడా సర్పంచ్‌గా గెలిపించుకొని సుల్తానాబాద్ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అప్పటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచి చురుకైన కార్యకర్తగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొందారు. ఎంతో మంది నాయకులు తమ స్వార్థం కొరకు పార్టీలు మారిన గాని అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఆశించి నప్పటికీ, ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉత్తర్వులు చేసింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న



గ్రంథాలయాలను మెరుగు పరిచి పాఠకులకు గ్రంథాలయాలలో అన్ని విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉండేటట్లు చూస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్‌కు రావడం పట్ల ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# కుట్రలకు తెర లేపుతున్న కేంద్రంలోని మోడీ సర్కారు

- పిడిఎస్‌యు మాజీ నాయకులు ఐ.కృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా విధానంలో కాషాయికరణని జొప్పించి, పర్యవసానంగా రాజ్యాంగాన్ని రద్దు చేసి, మను ధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టాలని కుట్రలకు తెర లేపుతున్నారని పిడిఎస్‌యు మాజీ నాయకులు ఐ.కృష్ణ అన్నారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అర్థ శతాబ్ది జిల్లా సభను శుక్రవారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో కొనసాగుతున్న విద్య మనిషి నిజ జీవితంలో ఏ మాత్రం ఉపయోగపడటం లేదని అన్నారు. ఉస్మానియాలో జార్జిరెడ్డి స్థాపించిన పిడిఎస్‌యు గత 50ఏళ్లుగా అలుపెరగని పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుత విద్యార్థి సంఘాలు ఆనాటి జార్జిరెడ్డి అందించిన స్ఫూర్తితో ఈనాటి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మాజీ




నాయకులు కృష్ణ స్వామి, సాలగాను మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఈ.నరేష్, బి.అశోక్, ప్రస్తుత నాయకులు బడికెల ప్రసన్న కుమార్, వంశీ, సోయల్, సాయికృష్ణ, రాజ్‌కుమార్, రాకేష్, ప్రణీత్, స్థానిక నాయకులు బి.ఆనంద్, ఎర్ర రవి కుమార్, ఎం.దుర్గయ్య, జనగాం రాజన్న, కాంపల్లి మల్లేష్ తదితరులున్నారు.

# భూసేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సింగరేణి ఆర్జీ 2, 3, ఎన్టీపీసీ పరిధిలో పెండింగ్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ 1, 2, 3 పరిధిలోని పెండింగ్ భూసేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్జీ 3 పరిధిలో ఉన్న రామగిరి మండలం, బుధవారంపేట గ్రామంలో సేకరించాల్సిన 88ఎకరాల 20గంటల భూమికి సంబంధించి రైతులకు పరిహారం విషయంలో ఏదైనా సమస్య, ఇబ్బంది ఉన్న, సర్వే సమయంలో



ఏదైనా రైతు వివరాలు, భూమిలో చెట్లు, స్ట్రక్చర్ వివరాలు రాని పక్షంలో సంబంధిత దరఖాస్తులు సమర్పించడానికి అవకాశం ఉందని అన్నారు. పెద్దంపేట గ్రామంలో పెండింగ్ ఉన్న 1 ఎకరం 12గుంటల భూమి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ జి విభాగం సూపరింటెండెంట్ సునీత, సింగరేణి అధికారులు నారాయణ, సునీత, రామగిరి తహశీల్దార్ రామ్ చరణ్, రెవెన్యూ సంబంధిత అధికారులున్నారు.

# బిఎస్ఎఫ్‌కి ఎంపికైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న మాసిపెద్ది సుప్రీత స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)నకు ఎంపికయినట్లు ప్రిన్సిపల్ ప్రొ॥ డి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రితను కళాశాల సిబ్బంది డా॥ జి.శ్రీనివాస్, డా॥ రజని, డా॥ కల్పన, డా॥ అఫ్సర్ ఉస్మానీ తదితరులు అభినందించారు.

## శాతవాహన యూనివర్సిటీ విసిగా ఉమేష్ కుమార్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ శాతాహన యూనివర్సిటీ విసిగా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్‌ను నియామిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఆధ్వర్యంలో మాత రిసెర్చ్ ఇనిస్టూట్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని స్థానిక ఆర్‌సిఓ క్లబ్‌లో నేడు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఇంగ్లీష్ మందులచే తక్కువ కానీ వ్యాధులకు వివిధ అనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణ, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు 9849574706 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సజావుగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

- తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి
- గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డిసిపి (అడ్మిన్) రాజుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. గ్రూప్ 2, 3 పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందని, జిల్లానోడల అధికారిగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ, పోలీసు నోడల్ అధికారిగా డిసిపి అడ్మిన్ రాజును నియమించామని తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌పర్యవేక్షకులు ప్రకాష్, ఎసిపి ప్రతాప్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భారత్

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులుగా నమోదు చేసుకున్నారు. శుక్రవారం కుందనపల్లి, రామగుండం రైల్వే స్టేషన్, గోదావరిఖని లక్ష్మి నగర్, చౌరస్తాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఊహించని స్పందన లభిస్తుందని, దీంతో రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్, శ్రీకాంత్, బబ్లూ, జన్నంపల్లి కృష్ణా రెడ్డి, రాపోలు రవీందర్



రావు, మేకల రాజమల్లు, ఒరగంటి శ్రీరాములు, బరిగల శ్రీనివాస్, బరిగల రాజేంద్ర ప్రసాద్, బూక్య రాంసింగ్, కవేణి నర్సింగ్, మేకల కనకమ్మ, దొంతుల భూమయ్య, సిద్ద స్వామి, రవి, చింతకింది నాగరాజు తదితరులున్నారు.

# జనగామ రైతులకు ఎల్లంపల్లి నుంచి నీటిని వదిలి సాగునీరు అందించాలి

**- నేడు సాగునీటి సమస్య పరిష్కారానికివంట వార్పు**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి పరివాహ ప్రాంత గ్రామాల రైతులు సాగునీరు అందక అష్టకష్టాలు పడుతున్నారని, ఎల్లంపల్లి నుంచి నీటిని దిగువకు వదిలి జనగామ రైతులకు సాగునీరు అందించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం జనగామ గ్రామంలో రైతులతో ఆయన సమావేశం అయ్యారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. గోదావరి నదిలో నీరు లేక ఇసుక తేలిందని, గోదావరి పరివాహక ప్రాంతమైన జనగామ రైతులు తమ పంట పొలాలకు నీటి కోసం గోదావరినదిలో దాదాపు 600 మీటర్ల మేర బోర్లు వేసే గానీ నీరు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎల్లంపల్లి నుంచి నీటిని వదిలి అన్నారం, సుందిళ్ల గేట్లు మూసివేయాలని అన్నారు. జనగామ రైతుల సమస్యల పరిష్కారం కోసం శనివారం నాడు గ్రామంలో రైతులతో కలిసి వంట వార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు



చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని, జనగామ రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కూల్చివేతలు చేపడుతామంటే ఊరుకునేది లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కూల్చివేతలు చేపడుతామంటే ఊరుకునేది లేదని ఓల్డ్ అశోక్ థియేటర్ లీజ్ హోల్డర్ వేముల అశోక్, పులిపాక రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కూల్చివేతల పేరుతో కొందరు విధ్వంసాలకు తెగబడుతున్నారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. దీంతో చట్టపరంగా బాధ్యులవుతారని అన్నారు. దీనిపై ఇప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని, కూల్చివేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కనే ఉండే చిరు వ్యాపారుల షాపులకు కరెంట్ తీసివేశారని, కేసు కోర్టు పరిధిలో ఉన్న సమయంలో ఎలా కరెంట్ తీసివేస్తారని ప్రశ్నించారు. దీనిపై పెద్దపల్లిలోని కరెంట్, మున్సిపల్‌తోపాటు ఇతర అధికారులను సంప్రదిస్తే తాము కరెంట్ తీసేయమని ఎవరికీ ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని తెలియజేసినట్లు తెలిపారు. కూల్చివేతలకు సంబంధించి కోర్టు పరిధిలో ఉందని, ఈ విషయం జోక్యం చేసుకోమని అధికారులు తెలిపారని వారు చెప్పారు. ఇప్పటికే తప్పు చేసిన ఎంతో మంది ఉన్నతాధికారులు జైలుకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయని, కూల్చివేతలతో పాల్గొనే వారు దాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. స్థలానికి సంబంధించి తాము కోర్టు తీర్పును గౌరవిస్తామని, చట్టానికి ఎవరూ కూడా అతీతులు కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో జెవి రాజు, నీరటి శంకర్, శ్రీనివాస్, షకీర్ బాబా తదితరులున్నారు.

# రైల్వేలైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం-మణుగూర్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని బిజెపి నాయకులు, మాజీ డిఆర్‌యుసిసి సభ్యులు క్యాతం వెంకట రమణ కోరారు. పనులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులను నియమించిందని, రామగుండం నుంచి కమాన్‌పూర్, మంథని, ముత్తారం, భూపాలపల్లి, ఖానాపూర్, మేడారం మీదుగా మణుగూర్ వరకు 207.80కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ రైల్వే పనులు జాప్యం జరుగుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం పనులు సత్వరమే జరిగేందుకుగాను ముగ్గురు ఉన్నతాధికారులకు బాధ్యతలను అప్పగించిందని తెలిపారు. సబ్ కలెక్టర భూపాలపల్లి జిల్లా మణుగూర్, ఖానాపూర్‌లను, ఆర్డీఓ భూపాలపల్లి గన్‌పూర్, భూపాలపల్లి, మల్హర్ మండలాలను, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ మంథని, రామగిరి, కమాన్‌పూర్, రామగుండం మండలాలలో రైల్వే బ్రాడ్ గేజ్ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కేంద్రం గెజిట్ జారీ చేసిందని తెలిపారు. ఇప్పటికైనా పనులు త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని పెద్దపల్లి 8వ వార్డు కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ తెలిపారు. వార్డు పరిధిలోని మజీద్ ఏరియాలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికి కాలువలలో పూడికలను తొలగించారు. రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్, అల్కా జవాన్, కనుకుంట్ల కరుణాకర్, సిబ్బంది ఈర్ల భూమయ్య, ఆసంపల్లి ఎల్లమ్మ, జక్కనపల్లి అనంత తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన ఓసిపి I

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉత్తమ పని తీరు కనబరిచిన గనులలో సింగరేణి నుంచి ఓసిపి 1కు 5 స్టార్ రేటింగ్‌ను భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆఫీస్ కోల్ కంట్రోలర్ డిప్యూటీ డైరెక్టర్ ప్రకటించారు. సింగరేణిలో ఉన్న అన్ని గనులు, ఓసిపిలలో ఓసిపి 1 మొత్తం 91 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచిందని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ తెలిపారు. ఈ నెల 21వ తేదీన ఈ బహుమతి ప్రదాన కార్యక్రమం న్యూఢిల్లీలో ఉంటుందని తెలిపారు. ఈ మూల్యాంకనలో గని కార్యకలాపాలు, పర్యావరణం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పని తీరు, ఆర్అండ్ఆర్, ఉద్యోగి సంక్షేమం, రక్షణ, ఉద్యోగ భద్రత వంటి ప్రమాణాలలో ఓసిపి 1 ఉత్తమ పని తీరును కనబరిచి 5 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేసిన మెనేజర్, ఉద్యోగులను, సూపర్ వైజర్లను, అధికారులను, సహకరించిన యూనియన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాధించేందుకు దోహద పడిన, కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మెనేజర్, ఉద్యోగులను, సూపర్ వైజర్లను, అధికారులను, ఇందుకు సహకరించిన యూనియన్లను ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కంపెనీ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అన్నయ్య గౌడ్ నియామకం

**- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన అన్నయ్య గౌడ్ నియామకం పట్ల పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, బండారి సునీల్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నెత్తెట్ల కుమార్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు రేగుంట సురేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.

# ప్రమోషన్లపై చిన్న చూపు సరి కాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బదిలీల రెగ్యూలర్, యాక్టింగ్ ప్రమోషన్ల విషయంలో సింగరేణి యాజమాన్యం చిన్న చూపు సరి కాదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్ ఒకక ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు నెలల కింద సింగరేణి యాజమాన్యం 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లని జనరల్ మజ్దూర్లుగా రెగ్యూలరైజ్ చేస్తామని ప్రకటించిన ఇప్పటి వరకు ఆచరణకు నోచు కోలేదని, దీంతో యాజమయాన్యం ప్రకటించినప్పుడు ఆనంద పడిన బదిలీ వర్కర్స్ ఇప్పుడు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ ఎలలో ఇవ్వాల్సిన ఆక్టింగ్ ప్రమోషన్లను ఇప్పటి వరకు ఇవ్వకుండా ఆలస్యం చేస్తూ ఆర్థికంగా నష్టం చేస్తున్న సింగరేణి యాజమాన్యం విధానం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం బదిలీ వర్కర్లు అందరికని రెగ్యూలరైజేషన్ చేయాలని, యాక్టింగ్ ప్రమోషన్లు ఇవ్వాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# రైతులను, ప్రజలను దోచుకుంటున్న పార్టీ బిఆర్ఎస్

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రజలను, రైతులకు దోచుకొని దాచుకున్న పార్టీ బిఆర్ఎస్ అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల గంగిపల్లి గ్రామంలో మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన 150మెట్రిక్ టన్నుల గోదాంను సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ నేతలు, మహిళలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతును రాజును చేయాలన్నదే రాష్ట్ర ముఖ్య మంత్రి సంకల్పమన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమం కోసం వైయస్సార్ అహర్నషలు శ్రమించేవారని అదేస్ఫూర్తితో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రైతు సబ్సిడీలను ఎత్తేసి రైతులను దగా చేసింది బిఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. దళారి వ్యవస్థకు స్వస్థి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్ పై వైయస్సార్ తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే రసమయికి ఆటపాట తప్ప ఏమీ తెలీదని ఎద్దేవా చేశారు. 10సంవత్సరాలు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండి చేసింది శూన్యం అన్నారు. నియోజకవర్గంలో కబ్జాలు, కమీషన్లతో వందల కోట్లు దోచుకున్నాడని ఆరో పించారు. టీఆర్ఎస్ పార్టీ పాలనలో సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తుంటే కమీషన్లు వసూలు చేస్తున్నాడని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. గోసి గొంగడితో వచ్చి వందలకోట్లు దోచుకున్న చరిత్ర రసమయి దన్నారు. వైద్య వృత్తిలో ఉండి ఎంతోమంది పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాలనని గుర్తుచేశారు. లక్షల సంపాదన వదులుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలన్నా సంకల్పంతోనే రాజకీయాలకు వచ్చానని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. ప్రజల, రైతుల సంక్షేమం అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతులకు సహకార సంఘాల ద్వారా లబ్ధి చేకూర్చడానికి వాణిజ్య బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయన్నారు. సహకార బ్యాంకులద్వారా గ్రామాల్లో ఉపాధి మార్గాలను ముందుకు తీసుకు పోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బ్యాంకు చైర్మన్‌లు అంకితభావంతో పనిచేయడం వల్లే సహకార బ్యాంకులు ఈస్థాయికి ఎది గాయన్నారు. వాణిజ్య బ్యాంకులతో ధీటుగా పోటీపడి సహకార బ్యాంకులు ముందుకు వస్తున్నా యన్నారు. రైతులు సహకార బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఏఎంసీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్‌రావు, గంగిపల్లి సొసైటీ చైర్మన్ పారిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, రామడి తిరుపతి, బొల్ల మురళీధర్, చలిగంటి సంపత్, సాగర్, ముక్కెర సతీష్, మాశం రామకృష్ణ, కొండ్ర సురేష్, మరహాల చారి, జీడీ శ్యామ్, బుర్ర శ్రీధర్‌గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షుడు పంచాల శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్లు మాడ తిరుపతిరెడ్డి, ములకల సుధారాణికర్ణాకర్, సుధాగోని తిరుపతి, మీసా సత్యనారాయణ, బండ రామ, అనంతరెడ్డి, వెంకటస్వామి, సీఈఓ లక్ష్మారెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్, ప్రభాతవార్త :** వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగ విఫలమైందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో జివిరామకృష్ణారావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు పచ్చివడ్లను రైస్‌మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకునే దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దళారుల వ్యవస్థ కొనసాగుతుందన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది కలగకుండా వరిపొలాలు కోసే సమయానికి రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సన్నరకం, దొడ్డురకం, వరిధాన్యానికి క్వింటాలుకు 500రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చి కేవలం సన్నరకం వడ్లకు ఇస్తామని చెప్పడం మోసం కాదా అన్నారు. రైతు భరోసా నేటివరకు ప్రభుత్వం ఇవ్వంలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజకీయాలను పక్కన పెట్టి రైతు సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని రసమయి కోరారు.



తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్‌లో నేడు నిర్వహించే మానకొండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ అలయ్‌బలాయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సిద్ధం వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల రమేష్, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బోయిని కొమురయ్య, అశోక్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, పున్నం మల్లయ్య, మర్రి కొండయ్య, రామంచ గోపాల్‌రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరిత చర్యలు మానుకోకపోతే నిరవధిక సమ్మె చేపడుతాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కక్షపూరిత చర్యలు మానుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతామని ఏఈఓలు అన్నారు. రెగ్యూలర్ ఏఈఓలు చేయలేని పనిని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బలవంతంగా కాంట్రాక్ట్ ఏఈఓలతో చేయించే ప్రయత్నాలు మానుకోవాలని గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఏఈఓలు జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏఈఓలు వినతి పత్రాన్ని సమర్పించారు. వ్యవసాయ వృత్తి విద్య క ఓర్సులు చదువుకొని, నిరుద్యోగం కారణంగా, ఆర్థిఖ నష్టాల నుంచి బయటపడాలనే ఉద్దేశంతో అతి తక్కువ జీవితంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఈఓలపై ఉన్నతాధికారుల వేధింపుల చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే డిజిటల్ పంట సర్వే మొదలు చేయకపోతే నిర్దాక్షిణ్యంగా వీరిని ఉద్యోగం నుంచొ తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తుందని, కాంట్రాక్టు ఏఈఓలకు రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న రెగ్యూలర్ ఏఈఓలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని, కక్ష పూరిత చర్యలను మానుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధమని రెగ్యూలర్ ఏఈఓలు హెచ్చరించారు.



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ప్రవేశాల గడువు పెంపు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ దూర విద్యలో బిఏ, బీకాం, బీఎస్సి కోర్సులలో ప్రవేశాలను ఈనెల 30 వరకు పొడగించినట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్, కో ఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం లు తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 సెల్ నెంబర్ కు గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్ లో గాని సంప్రదించాలని సూచించారు.

# చొప్పదండి వార్త



## పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :

పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మానకొండూర్ సొసైటీ సీఈవో పాకాల లక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి నూతన పాలకవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన ఎంపాయిస్ యూనియన్ సభ్యులకు పాకల లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష – మిషన్ భగీరథ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** ప్రజలకు సరఫరా చేసే తాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ సబ్ డివిజన్ కార్యాలయాలను సైతం కలెక్టర్ తనిఖీ చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం పరిధిలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబరేటరీ పరిశీలించిన కలెక్టర్ నీటి నాణ్యత పరీక్షల రికార్డులను చెక్ చేశారు. ఎటువంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల్లారా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

నకిరేకల్ 18 ప్రభాతవార్త



రాబోయే మార్చిలో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలని ఎపియుఎస్, టిపియుఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఆయన శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు చందుపట్ల, మంగళపెల్లి హైస్కూల్స్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. 2019 లో ఉన్న ఓటరు జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరు మళ్లీ నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదుకు నవంబర్ 6వ తేది వరకు గడువు ఉన్నప్పటికి వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏపియుఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు గుంటి మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి**

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు. చందుర్తి మండలానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధి పనులకు కోటి 80లక్షలు మంజూరు చేయడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గానికి అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. సనుగుల గ్రామంలో గంగిరెద్దుల కాలనీలో రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు, మూడపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి 80లక్షల రూపాయలు మంజూరు కావడం శుభ పరిణామం అన్నారు. రానున్న రోజుల్లో వేములవాడ నియోజక వర్గంతోపాటు చందుర్తి మండలానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, మ్యాకల గణేష్, ధర్మపురి శ్రీను, పులి సత్యం గౌడ్, పుల్కం మోహన్, ఇందూరి మధు, ముస్కు ముకుంద రెడ్డి, కనకరాజు, దేవస్వామి, సాయి, ఈశ్వర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ప్రభుత్వ ఉద్యోగికి వీడ్కోలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సత్యనారాయణకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ సేవలందించిన సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యనారాయణ అంకిత భావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నటరాజ్, మండల విద్యాధికారి వినయ్ కుమార్, మాజీ జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పిట్టల బాబు, నాయకులు పులి సత్యం గౌడ్, బొజ్జ మల్లేష్, ధర్మపురి శ్రీనివాస్, తిరుపతి, బత్తుల కమలాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ అన్నారు. మండలంలో సనుగుల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల పఠనాశక్తిని అన్ని తరగతులలో కెళ్లి పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని కోరారు. మధ్యాహ్న భోజనంను పరిశుభ్రంగా అందించాలని, పాఠశాల ఆవరణను పిల్లల వాష్ రూమ్‌లను స్కావేంజర్ల సహాయంతో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రతినిత్యం పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పిల్లలను మోటివేట్ చేయాలని అన్నారు. గ్రంథాలయ పుస్తకాలను ఉపయోగించి విద్యార్థుల పఠనా శక్తిని, సృజనాత్మకతను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఉపాధ్యాయులు నాగమణి, హరిష్మ ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ అన్నారు. మండలంలో సనుగుల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల పఠనాశక్తిని అన్ని తరగతులలో కెళ్లి పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని కోరారు. మధ్యాహ్న భోజనంను పరిశుభ్రంగా అందించాలని, పాఠశాల ఆవరణను పిల్లల వాష్ రూమ్‌లను స్కావేంజర్ల సహాయంతో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రతినిత్యం పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పిల్లలను మోటివేట్ చేయాలని అన్నారు. గ్రంథాలయ పుస్తకాలను ఉపయోగించి విద్యార్థుల పఠనా శక్తిని, సృజనాత్మకతను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఉపాధ్యాయులు నాగమణి, హరిష్మ ఉన్నారు.

## నెరవేరనున్న నిరుపేదల సొంతింటి కల

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు కసరత్తులు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లాలో దాదాపు ప్రక్రియ పూర్తవుతోంది. ఎలాంటి అవకత వకలకు చోటు ఇవ్వకుండా ఆయా కమిటీలు అధికారులే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించ నున్నారు. ఎంపికైన లబ్దిదారులకు 3 దశల్లో రూ.5 లక్షలు ప్రభుత్వం చెల్లించనుంది. త్వరలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరనుంది.

## మార్నింగ్ వాకర్స్‌తో ఆల్ఫోర్స్ చైర్మన్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం, ధరూర్ క్యాంప్‌లోని వాకర్స్‌తో బేటి అయి రాబోయే కరీంనగర్ జగిత్యాల నిజాంబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోటీలో ఉన్న ఆల్ఫోర్స్ చైర్మన్ వి.నరేంధర్‌రెడ్డి రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాకర్స్ మద్దతు కోరిన వి.నరేంధర్‌రెడ్డి త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతుతో పాటు భారీ మెజార్టీతో గెలిచేలా చూడాలని వాకర్స్‌ను కోరారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన వాసం ప్రసాద్ అనే ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వాసం ప్రసాద్ కుటుంబానికి స్థానిక ప్రాథమిక పాఠశాల ఎన్గల్ ఉపాధ్యాయ బృందం శుక్రవారం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రసాద్‌కి ఇద్దరు ఆడపిల్లలు ఉండగా, ఒక అమ్మాయి ప్రాథమిక పాఠశాలలో చదువుతుండగా, తమ విద్యార్థి అని తెలుసుకొని వారు చాలా పేదరికంలో ఉన్నారని, అంత్యక్రియలకు కనీసం డబ్బులు లేకపోవడంతో, ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు భూక్య అమృత లాల్, వంగ తిరుపతి, గండి శ్రీలత ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయ బృందాన్ని మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుసుంబ జనార్ధన్, గ్రామస్తులు అభినందించారు.

## రహదారికి నిధుల మంజూరు పట్ల హర్షం

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి పాలాభిషేకం**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో గంగిరెద్దుల కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయడంతో సనుగుల గ్రామ నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగిరెద్దుల కాలనీకి ఏళ్ల తరబడి రహదారి లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లగా, వెంటనే కోటి రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఏగోలపు శ్రీనివాస్, సురేందర్ రావు, బొల్లపల్లి చిరంజీవి, నాగరాజు, పృథ్వీ తదితరులున్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ విజేత రేచపల్లి

సారంగాపూర్,ప్రభాతవార్త :

సారంగాపూర్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోలీస్ శాఖ నిర్వహించగా మొదటి విజేతగా రేచపల్లి వాలీబాల్ జట్టు నిలిచారు. వారిని మండల ఎస్సై ఆ జట్టు అభినందించారు.



## మృతి చెందిన రాజన్న కోడె

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన బడేస్వామిదాస్ అనే రైతుకు ఈ నెల 1న వేములవాడ రాజన్న ఆలయ అధికారులు కోడెను అందజేశారు. అప్పటి నుంచి అనారోగ్యం పాలైన కోడెను స్వామి దాస్ ప్రైవేట్ పశు వైద్యులకు చూపించి, చికిత్స చేయించాడు. శుక్రవారం చికిత్స పొందుతూ కోడె మృతి చెందిందని అధికారులు ఆరోగ్యంగా ఉండే ఆవులను పంపిణీ చేయాలని, అనారోగ్యంతో ఉన్న ఆవులకు మెరుగైన చికిత్స అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మత్తు జోలికి పోతే... భవిష్యత్ చిత్తే

**- బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి**

**- మంథని సిఐ బి.రాజు**

ముత్తారం, ప్రభాతవార్త.

మత్తు జోలికి పోతే... భవిష్యత్ చిత్తేనని మంథని సిఐ బి.రాజు అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ముత్తారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సిఐ బి.రాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే అనేక నష్టాలు సంభవిస్తాయని, శారీరకంగా ఆరోగ్యం క్షీణించడంతోపాటు మానసిక స్థితిని కోల్పోతారని అన్నారు. మత్తుకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయించినట్లు గానీ వినియోగించినట్లు గానీ సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు మొబైల్ ఫోన్‌కు దూరం ఉంటే మంచిదని, ప్రధానంగా సోషల్ మీడియా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అవి చదువులపై ప్రభావాన్ని చూపుతాయని అన్నారు. సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉంటే వాటి భారీన పడకుండా ఉండవచ్చని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని చుట్టూ ఉన్న వారికి కూడా



అవగాహన కల్పించాలని అన్నారు. అంతేగాకుండా ట్రాఫిక్ నియమ, నిబంధనలు, 100 కాల్స్, షీటీంల పని తీరుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పొట్టకొడుతున్న ప్రభుత్వం

**-కాంట్రాక్టర్లతో యాజమాన్యం కుమ్మక్కు**

**-మాజి ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రామగిరి-ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా పంచుతున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఎంత మంది కార్మికులకు ఎన్ని డబ్బులు పంచారో వెల్లడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికి రూ.5వేల చొప్పున లాభాల వాటా పంచితే ఇప్పటి వరకు ఆర్జీ-3 పరిధిలోని సుశీహైటెక్ కార్మికులకు, ఆర్జీ-3 పరిధిలోని జెమ్కో కార్మికులకు ఎందుకు అందలేదని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రతి ఓబి కంపెని ఎన్ని నెలలు కాంట్రాక్ట్ నిర్వహిస్తే అన్ని నెలలకు గాను నెలకు ఒక మాస్టర్ చొప్పున కార్మికులకు వేతనం చెల్లించడం ఆనవాయితీ కాగా, కాంగ్రేస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంపెని సుశీహైటెక్ ఆర్జీ-2 లో సుమారు 700 మంది కార్మికులకు 36 రోజుల వేతనం ఎగవేసినా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు మిన్నకుండి పోయారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు సుశీహైటెక్, ఇన్‌ఫ్రా, వీ9 పేరుతో కోమటిరెడ్డి కుటుంబం సింగరేణిని హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తుంటే ఇక్కడి మంత్రి వారికి సహకరిస్తున్నాడని ఆరోపించారు. రామగుండం ఎమ్మెల్యే కొంత వరకు కార్మికుల పక్షాన ప్రయత్నం చేయగా ఆయనకు ఇక్కడి మంత్రి కళ్లెం వేసినట్లు తెలిసిందన్నారు. సుశీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయంగా రావలిసిన 36 రోజుల వేతనాన్ని మంత్రి ఇప్పించాలని అదేవిధంగా యాజమాన్యం బేషంతుగా అందరికి 5వేల లాభాల వాటా చెల్లించి లెక్కలు వెల్లడి చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, నాయకులు కుమార్ యాదవ్, భాస్కర్, శంకర్‌లాల్, దేవ శ్రీనివాస్, శంకర్, ప్రసాద్ సత్యం పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. గొల్లపల్లి రెడ్డి సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుండి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా 50 మందిని పరీక్షించగా 30 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిని లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బొమ్మెన కుమార్, కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, మహంకాళి శేఖర్, బొల్లం రమేష్, బలభక్తుల కిషన్, సురేష్, తాడూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కోసం ప్రవాసీ ప్రజావాణిలో ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



గల్ఫ్ మృతుల కుటుంబాలను ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా తమకు చెల్లించాలని గల్ఫ్ మృతుడు తౌటు రాంచంద్రం కుమార్తెలు ప్రవళిక, అక్షితలు శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణిలో ధరఖాస్తు చేశారు. జగిత్యాల పట్టణం కృష్ణానగర్‌కు చెందిన రామచంద్రం జనవరిలో దుబాయిలో మృతి చెందారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలు చొరవ తీసుకొని తమకు రూ.5 లక్షల మృతధన సహాయం ఇప్పించాలని ప్రవళిక, అక్షితలు విజ్ఞప్తి చేశారు. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి అంబాసిడర్ డా.బిఎం వినోద్‌కుమార్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డిలు ధరఖాస్తు రాయడంలో వారికి సహకరించారు.




# వార్త కథనానికి స్పందన

## వీధిదీపాల మరమ్మత్తు

**-ముస్త్యాలలో నిర్లక్ష్యపు వెలుగులు అనే వార్త కథనానికి స్పందించిన అధికారులు**

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని ముస్త్యాల గ్రామంలో గత వారం రోజులుగా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయని, శుక్రవారం నాడు వార్త దినపత్రికలో ఈనెల 18న



ప్రచురించిన ముస్త్యాలలో నిర్లక్ష్యపు వెలుగులు అనే కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం రోజు ఎంపీఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి వీధి లైట్లు ఆన్ ఆఫ్ చేయడానికి వీలుగా బ్రేకర్ ను బిగించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన ఏఈ పిఆర్ గా పదవి భాద్యతలు చేపట్టిన వరలక్ష్మి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల నూతన ఏఈ పిఆర్ గా ఎం.వరలక్ష్మి శుక్రవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఉన్నటువంటి ఏఈ రవీందర్ ఆరు నెలల క్రితం భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్ళారు. వారి స్థానంలో ముత్తారం మండ లంలో స్పెషల్ ఏఈ గా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి రామగిరి కి బదిలీపై వచ్చారు.

# బుధవారంపేట లో ఉపాధిహామి గ్రామసభ

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని బుధవారంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి 2025-26 సంవత్సరానికి పనులు గుర్తింపు కొరకు ప్రారంభ గ్రామసభ లను శుక్రవారం ఎంపీడీఓ ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ లో ఉపాధిహామీ పథకంలో చేసే వివిధ రకాల పనుల గురించి ఎంపీడీఓ శైలజారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎ అఖిల, కార్యదర్శి రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# కొండగట్టు దేవస్థానంలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్‌కేర్ హస్పటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంకు చెందిన సుమారు 120 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో అంజయ్య, మెడికల్ హస్పటల్ వైద్యులు అబ్దుల్ రహమాన్, ఆర్సియా, అయేషా, క్యాంప్ ఇంచార్జీ గణేష్ రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థి చెంపలపై చితకబాదిన ఉపాధ్యాయులు

**- స్పృహకోల్పోయిన విద్యార్థి**

**- కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు**

మానకొండూర్, ప్రభాతవార్త :





విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తులకు బంగారు బాటలు వేసే ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను క్రమశిక్షణ పేరుతో విచక్షణ రహితంగా దండించడంతో ఒక విద్యార్థి స్పృహ తప్పి పడిపోయిన సంఘటన మానకొండూర్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఏ.ఆదిత్య 9వ తరగతి చదువుతున్నాడు. ఆదిత్య రోజులాగే శుక్రవారం ఉదయం పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ప్రార్థన అనంతరం క్లాస్ రూమ్‌లోని విద్యార్థి ఆదిత్య వెళ్తుండగా పాఠశాల ఉపాధ్యాయులు జయసింగ్, శ్రీనివాస్ అనే ఇద్దరు ఆదిత్య తలవెంట్రుకలు పట్టుకొని తిప్పుతూ చెంపలపై చితకబాదుతూ హెయిల్ కటింగ్ స్టైల్స్ ఏంటని, క్రమశిక్షణ పేరుతో ఉపాధ్యాయులు చెంపలపై బలంగా కొట్టిన దెబ్బలకు తట్టుకోలేక మొత్తుకొని ఒక్కసారిగా కిందపడిపోయి స్పృహ కోల్పోయాడు. భయభ్రాంతులకు గురైన ఉపాధ్యాయులు వారి కార్‌లో వెల్ది (లక్ష్మిపూర్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రలంఓ చికిత్స కోసం తరలించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యసిబ్బంది విద్యార్థి ఆదిత్యను పరీక్షించి పరిస్థితి సీరియస్‌గా ఉందని వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలోని విద్యార్థి ఆదిత్య తల్లి అటెండర్‌గా పనిచేస్తుంది. కొడుకుకు జరిగిన సంఘటనపై తల్లి లబోదిబోమంటూ గుండెలు పగిలేలా ఏడ్చింది. దీంతో విద్యార్థి ఆదిత్యను కరీంనగర్‌లోని సీటీ హాస్పిటల్‌కు ఉపాధ్యాయులు తరలించారు. ఆసుపత్రిలో ఆదిత్య ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. పాఠశాలలో ఇంత సంఘటన చోటుచేసుకున్నప్పటికీ పాఠశాల ప్రిన్సిపాల్‌కు సమాచారం ఆలస్యంగా తెలిసిందని, ఉపాధ్యాయులు విద్యార్థిని కొట్టారని తెలిసింది. విద్యార్థి ఆదిత్యకు గతంలో అనారోగ్యంతో బాదపడుతున్నాడని, అంతేకాకుండా విద్యార్థి ఆదిత్యపై విచక్షణ రహితంగా చితకబాదిన ఇద్దరు ఉపాధ్యాయులపై జిల్లా విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ప్రభాతవార్తకు పాఠశాల ప్రిన్సిపాల్ యు.పద్మశ్రీ వివరణ ఇచ్చారు. ఆదర్శ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు అనవసర విషయంలో జోక్యం చేసుకుంటూ అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను నానా మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి ఆగడాలను భరించలేకపోతున్నామని పలువురు ఆరోపించారు. ఆదర్శ పాఠశాలలో మేము చెప్పిందే వినాలి, లేదంటే కష్టం అంటూ అహంకార భావంతో దురుసుగా ఆ ఇద్దరు ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై ఆసుపత్రిలో ఉపాధ్యాయులు అక్కడే ఉండి చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం అంతేకాకుండా విద్యార్థి తల్లిని ఉపాధ్యాయులు బ్రతిమిలాడుతున్నట్లు సమాచారం.

**-ఉపాధ్యాయునిగా మారిన పోలీస్ బుద్ధిపోలేదు**

ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయులు ఒకరు గతంలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించారని అనంతరం నిర్వహించిన ఉపాధ్యాయ నియామకం పరీక్షలో ఉపాధ్యాయునిగా ఎంపికై ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరినప్పటికీ పోలీస్ బుద్ధి పోనిచ్చుకోలేదని గతంలో గంగాధర మండలంలో పనిచేశాడని అక్కడ కూడా అతనిపై ఆరోపణలు ఉన్నాయని, ఆయనతో పనిచేసే పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులకు మౌళిక విలువలతో పాటు విద్య నేర్పాల్సిన ఆ ఉపాధ్యాయుడు పోలీస్ బుద్ధులను పోనిచ్చుకోలేదని పలువురు అనుకుంటున్నారు. సద ఇద్దరు ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి చూపు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన మేకల ఓదేలు శుక్రవారం మరణించగా డాక్టర్ భీష్మాచారి నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. వారు ఒప్పుకోవడంతో ఎల్‌విపి టెక్నిషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. ఈ నేత్రదానం కాంగ్రెస్ నాయకులు వంగ రాయమల్లు ఆధ్వర్యంలో జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి భార్య మేకల నర్సమ్మ, కుమారుడు కోడలు బిక్షపతి, వనజ, మనుమరాళ్ళు మనస్వి, భవిష్య, కూతురు రాజేశ్వరి, అల్లుడు గట్టయ్య, మనుమడు రాజశేఖర్ లకు ఓదెల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కోంద్ర వేణు, సంతోష్, క్యాతం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సలహదారులు నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, చంద్రమౌళి, పృథ్వీరాజ్ అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీలతో ఒరిగేదేమి లేదు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ఎంపిక కోసం గ్రామ కమీటీలు, మున్సిపాలిటీ వార్డు కమీటీలు ఏర్పాటు చేసిన పేద ప్రజలకు ఒరిగేదేమి లేదని జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. శుక్రవారం వాసు ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... ప్రభుత్వం వద్ద రాష్ట్రంలోని స్థితిగతులకు సంబంధించిన సామాజిక ఆర్థిక సర్వే నివేదికల ఆధారంగా గ్రామ సభలు, మున్సిపాలిటీ, వార్డు సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయవచ్చు కదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఇందిరమ్మ కమీటీల సభ్యులు అర్హులను గుర్తించడంలో విఫలమైతే దీనికి బాధ్యతలు ఎవరని ప్రజల పక్షాన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమీటీల ద్వారా కంటే గ్రామ, మున్సిపాలీటీ సభల ద్వారా ఎంపిక చేస్తే అర్హులైన ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాడు.

## సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రస్తుత పోటీ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ ముందుకు నడవాలని మెప్మా పిడి స్వరూప రాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి లు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మెప్మా పిడి స్వరూప రాణి, డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద శ్రీ లక్ష్మి సమాఖ్యలోని సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు వారికి అందించారు. క్యాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, ఇండివిడ్యువల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా ఎదగాలని వారు అన్నారు. అనంతరం ఇండివిడ్యువల్ యూనిట్లు 51, గ్రూప్ యూనిట్లు 9 లో పిడి స్వరూప రాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయిని రమ, వీరన్న, దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, మెప్మా ఇంచార్జీ టిఎంసి మానస, సిఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు విజయ, అనూషలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటి మెంబర్ షిప్ కోసం పోటీ

పాలకుర్తి, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కు సంబంధించి గ్రామాల వారిగా ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు మండలంలో దాదాపు పూర్తయింది. ఇల్లు లేని అర్హులైన వారిని గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో జిల్లా కలెక్టర్ మండలంలో ఇందిరమ్మ కమీటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు యుద్ధప్రాతిపదికన కమీటీల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కమీటీల్లో ఆయా గ్రామ పంచాయతీ కి చెందిన స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఇద్దరు మహిళలకు తోడు ఒక బిసి, ఒక ఎస్‌సి, ఒక ఎస్‌సి తో పాటు ఆ పంచాయతీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. మీరు ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళ జాబితాకు ఎంపిక చేశారు. అయితే ఈ కమీటిలో స్థానం పొందేందుకు కాంగ్రెస్ నాయకులు కొన్ని గ్రామాల్లో పోటీలు పడుతున్నారు. ఎమ్మెల్యే ఆమోదంతో ఎంపిక జరుగుతున్నప్పటికి కమీటీల్లో స్థానం పొందేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోటీలు పడుతున్నట్లు సమాచారం. ఈ కమిటీల్లో స్థానం పొంది గ్రామంలో తమ ఉనికిని కాపాడుకునేందుకు నాయకులు ఉవిళ్ళు ఊరుతున్నారు. మండలానికి చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు కమీటీల ఏర్పాటును పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. అభ్యంతరాలు, పోటీలు ఉన్న చోట సదరు నాయకుడు సమస్యను పరిష్కరించే బాధ్యతను చేపట్టినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అధికార పార్టీ నాయకులకై కమీటీల్లో మెంబర్ షిప్ దక్కే ఛాన్స్ ఉండడంతో ప్రతిపక్షాల నుండి ఎక్కడ కూడా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కావడం లేదు. కేవలం స్వపక్షంలోనే సమన్వయం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## స్వగ్రామం చేరిన వలసజీవి మృతదేహం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బతుకుదెరువుకై గల్ఫ్‌కు వెళ్లిన గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన పెంటం దేవయ్య మృతదేహం శుక్రవారం స్వగ్రామం చేరుకుంది. ఉపాధికై దేవయ్య అగస్టు నెలలో దుబాయ్‌కు వెళ్లగా వెళ్లిన మూడు రోజులకు గుండెపోటుతో అక్కడ మృతిచెందాడు. నెల రోజుల అనంతరం మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంభికులు శవంపై పడి భోరున విలపించారు. మృతునికి భార్య ఇరువురు కూతుళ్లు, ఒక కుమారుడు కల్గిఉన్నారు. మృతదేహం స్వగ్రామం చేరుకోవడంతో కుటుంభికులు బంధువులు కన్నిటితో విలపించారు.

## యువత గంజాయికి దూరంగా ఉండాలి

**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

చందుర్తి, ప్రభాతవార్త.




యువత గంజాయికి దూరంగా ఉండాలని చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలం మల్యాల చర్చి వద్ద గతంలో గంజాయితో పట్టుబడ్డ చేపూరి రోహన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపగా, ఇదే కేసులో లింగంపేట గ్రామానికి చెందిన మ్యాలక రాహుల్ పరారీలో ఉండగా, మ్యాకల రాహుల్‌ను హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో అదుపులోకి తీసుకొని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్ భారీన పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి, ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయికి దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయిని విక్రయించిన, సేవించిన పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## ఆక్రమణల తొలగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. శనివారం కూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.



# అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం

## సంస్మరణ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా ఈనెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం,వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్ ,ఫోటోగ్రఫీ పోటీలు,రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి ఆయుధాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.వ్యాసరచన పోటీల్లో భాగంగా తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో పాల్గొనాలని,మొబైల్ ఫోన్ వాడకం,డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంపై నా పాత్ర అంశాలపై రాయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు,మూఢ నమ్మకాలు,ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవలను షార్ట్ ఫిలిం వీడియోలను మొదటి మూడు ఫోటోలను వీడియోలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలిపారు.వీడియోలు ఈనెల 20.10.24 లోపు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందివాలని అన్నారు.సైకిల్ ర్యాలీ,పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరకు వెళ్లి వారి త్యాగాలను గుర్తుగా నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళాబృందంతో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.




# చదువుల తల్లీ సరస్వతికి ఎమ్మెల్యే కవ్వంపల్లి చేయూత...

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

మండలంలోని బాలయ్యపల్లి పంచాయతీ పరిధిలోని సాయబ్ పల్లెకు చెందిన ఎంబీఏ విద్యార్థి కామెర సమతకు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థికంగా చేయూతనందించారు.నేతకాని సామాజికవర్గానికి చెందిన కామెర సంపత్ కుమార్తె సమతను కరీంనగర్‌లోని నిగమా కళాశాలలో ఎంబీఏ చదివిస్తున్నాడు.ఐతే ఫీజులు కట్టలేని పరిస్థితిలో కాలేజీ మానేసింది.కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రథమ సంవత్సరానికి సంబందించిన ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో సమత కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,తిరుమల్‌రెడ్డి,కొండల్‌రెడ్డి,జి. రాజేందర్ రెడ్డి,టీ.రాజేందర్ రెడ్డి,డాక్టర్ లక్ష్మణ్,ఆసిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల 35 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.డబుల్ బెడ్‌రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కోసం 14 కోట్ల రూపాయలు పనులు ప్రారంభం అయ్యాయని,15 కోట్ల సిఆర్ఆర్ నిదులు మంజూరుచేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.జగిత్యాల పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిదులు 4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.నియోజకవర్గానికి 75 కోట్ల ఆర్ అండ్ బి నిధులు మంజూరు చేస్తామని సిఎం హామీ ఇచ్చారని ప్రపోజల్స్ కూడా పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రామచంద్రారావు,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు బాల ముకుందం,నారపాక రమేష్,ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



# ఎల్ఆర్ఎస్ సర్వే జరుగుతున్న ప్లాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని తులసి నగర్‌లో జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణ సరళిని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శిఖం భూముల్లో లేని ప్లాట్లను,రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేని ప్లాట్లను రెగ్యూలరైజ్ క్రమబద్ధీకరణ చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ కమీషనర్ చిరంజీవి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్,మున్సిపల్,రెవెన్యూ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

*రాయికల్, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ భూములను కలెక్టర్ జగిత్యాల ఆర్డీఓతో కలిసి



పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ మధుసూదన్, రాయికల్ మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకులకు పాలాభిషేకం

*కథలాపూర్, ప్రభాతవార్త*

రోడ్ల విస్తరణ రోడ్డు మరమ్మత్తులకై వేములవాడ నియోజకవర్గానికి రూ. 15వందల కోట్ల నిధులు మంజూరయ్యాయి. కథలాపూర్ మండలంలోని కోరుట్ల-కథలాపూర్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ అలాగే జూనియర్ కాలేజీకి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. 1కోటి 30లక్షలు, దూలూర్ మహాలక్ష్మీ



టెంపుల్ నుండి తక్కలపల్లి వెళ్లే దారిలో హైలేవల్ బ్రిడ్జీ నిర్మాణానికై రూ. 85లక్షల నిధుల మంజూరయ్యింది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్ మంత్రి సీతక్క, పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం గత ప్రభుత్వ హయంలో ఎన్నోమార్లు వర్షాకాలంలో నడవడానికి కూడా వీలు లేకుండా విద్యార్థులు నానా అవస్థలు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, సత్యనారాయణ, హరిప్రసాద్, నారాయణరెడ్డి, ఆకుల సంతోష్, ధనుంజయ్‌రెడ్డి, రవి, లింగారావు, నర్సారెడ్డి, చౌదరి, చిన్నారెడ్డి, స్వామిరెడ్డి, మోహన్, అశోక్, శంకర్, చారి, మహేష్, శ్రీనివాస్, మల్లేశ్, కృష్ణ, నర్సయ్య, గోరెమియా, రాజరెడ్డి, కుంటరెడ్డి, సతీష్

# ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణారావు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం అయిన చీటి రామ కృష్ణారావు జగిత్యాల



ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.